# CCE PR

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** ವಿಷಯ : **ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು**

**Code No. : 04-L Subject : First Language — TELUGU**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

*సామాన్య సూచనలు :*

i) ఈ ప్రశ్నలతో కూడిన జవాబు పుస్తకములో లక్ష్యాధారిత మరియు విషయాధారిత మాదిరి గల మొత్తం 64 ప్రశ్నలున్నవి.

ii) ప్రతి యొక్క లక్ష్యాధారిత మాదిరి ప్రశ్నకు జవాబులను రాయుటకు స్థలము నివ్వబడినది. సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములో క్రమాక్షరముతోడ పూర్ణ జవాబులను రాయవలెను.

iii) విషయాధారిత మాదిరి ప్రశ్నల జవాబులకు తగినంత ఖాళీస్థలము నివ్వబడినది. జవాబులను తగిన స్థలములలోనే రాయవలెను.

iv) లక్ష్యాధారిత మాదిరి మరియు విషయాధారిత మాదిరి ప్రశ్నలకు ఇచ్చిన సూచనలను అనుసరించవలెను.

v) విద్యార్థులు పెన్సిల్‌తో జవాబులను రాయరాదు. పెన్సిల్‌తో రాసిన జవాబులను మూల్యాంకనమునకు పరిగణించబడదు.

vi) బహు-ఎన్నిక ప్రశ్నల విషయములో తుడిచి రాయునది, దిద్ది రాయునది, గుర్తుపెట్టునది, చేసినచో మూల్యాంకనమునకు అనర్హమగును.

vii) ఈ ప్రశ్న పత్రిక ఎ, బి మరియు సి అను మూడు భాగములుగా విభజింపబడినది. *ఎ-భాగము* నందు (గద్య, పద్య) - 92 అంకములు, *బి-భాగము* నందు (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు) - 20 అంకములు, *సి-భాగము* నందు (వాక్యరచన మరియు సామెత) - 13 అంకములు.

viii) ప్రశ్న పత్రికను చదవుట కోసం 15 నిమిషాల కాలావకాశము ఇవ్వబడినది.

ix) కుడివైపు ఇచ్చిన మార్జిన్‌లో ఏమియూ రాయకూడదు.

## భాగ - ఎ

### (గద్యం, పద్యం)

ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 16 × 1 = 16

1. ఎలాంటి భూషణం నిజమైన భూషణం ?

2. రేపు మీద చూపున్నది ఎవరికి ?

3. సామెతలలో ఎన్ని వాక్యాలుంటాయి ?

4. జ్ఞానపీఠ బహుమతిని అనేక మార్లు పొందిన ప్రధాన ద్రావిడ భాషా సాహిత్యం ఏది ?

5. గంగలో పడిన భీముడు ఎక్కడికి చేరాడు ?

6. బ్రహ్మపుత్రి ఎవరు ?

7. గోవులకు సుఖవాసమైన ప్రాంతమేది ?

8. ఇందు బింబానన ముఖంపై చీకటి ఏమి చేసింది ?

9. కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?

10. వజ్రనాభుని సేనలు ఎక్కడ విడిది చేశాయి ?

11. పాండవాంగన ఎవరు ?

12. దూడపాలు త్రాగే దాకా ఆవు ఎలా ఉంది ?

13. మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడెవరు ?

14. పల్లెటూరి ప్రజలు దేనిమీద ఆధారపడియున్నారు ?

15. ఈ ప్రపంచంలో నిస్స్వార్థ జీవులెవరు ?

16. పెద్దన బిరుదము ఏది ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 16 × 2 = 32

17. పంపా సరోవరమనే పేరు ఎలా వచ్చింది ?

18. చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని గూర్చాయి ?

19. కర్ణునికి ఏది ఇంద్రజాల మనిపించింది ?

20. విశ్రాంతి వలన కలుగు ప్రయోజనాలను వివరించండి ?

21. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?

22. కంబార రచనలు ఏయే భాషలలోనికి అనువదించబడ్డాయి ?

23. తెలుగువారి జీవితంలో ఏవి తొంగి చూస్తూ ఉంటాయి ?

24. వృద్ధ మాతాపితలున్న యిల్లు ఎలా ఉంటుంది ?

25. పెద్ద తండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

26. నాగలోకంలో భీమునికి కల్గిన సత్కార్యాన్ని వివరించండి ?

27. వాణిజ్యవేత్త ఎలాంటి వాడు ?

28. మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏ దేశం తరపున రోదసీ యాత్ర చేశాడు ?

29. త్రిజట వేరొక చోట నిద్రించడానికి గల కారణమేది ?

30. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?

31. కశ్యపుడు ఇంద్రుణ్ణి ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు ?

32. అనుమతి నిరాకరించిన ధృతరాష్ట్రునితో శకుని ఏమన్నాడు ?

కింది వానికి సందర్భములను వివరించండి : 6 × 3 = 18

33. పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి కలలు కనింది.

34. దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా.

35. గట్టిగా గొల్వ రాఘువుడుండ గంటి

36. ఎటుల వన్నియ దెచ్చెదో నాకు పుత్రికా

37. అమరు బంపా సరోవరంబనెడి పేరు

38. ధన మూలం ఇదం జగత్

కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6

39. పింగళి సూరన

40. శ్రీ దేవులపల్లి రామానుజరావు

41. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

తనకున్‌గాని ధనంబదేల ? ______________________

______________________

______________________

______________________గిరిశా! యీశాన సోమేశ్వరా!

లేదా

చదువదియెంత గల్గిన ______________________

______________________

______________________

______________________నేర్చునటయ్య భాస్కరా!

42. కింది పద్యమునకు సారాంశమును రాయండి : 1 × 4 = 4

ఓహో, కృషీవల! ఓ కష్టజీవి
జీవాలు సంసృష్టిజెందు నీకృషిని,
లోకాలు జీవించు నీ కష్టమందు
అన్నదాతవు నీవు అన్నమే నీవు!

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :

2 × 4 = 8

43. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

లేదా

'వాత్సల్యం' పాఠం సారాంశాన్ని రాయండి.

44. ఉద్యోగానికి, స్వయం ఉపాధికి మధ్య తేడాలేవి ?

లేదా

స్వయం ఉపాధి కల్పనలోని దశలేవి ? వాటిని వివరించండి.

ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి దిగువన ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

$4 \times 1 = 4$

45. శిబి చక్రవర్తి ధర్మపరుడు. ఆయనను పరీక్షించడానికి దేవతలు డేగ, పావురముల రూపము ధరించిరి. డేగ పావురమును తరుముచుండెను. పావురము శిబి చక్రవర్తిని శరణు వేడగా అభయమిచ్చెను. డేగ తనకు ఆహారమైన పావురమును ఇవ్వమని శిబిని కోరగా ఆయన పావురము బరువుకు సమానమగు తన శరీరంలోని కొంత మాంసము ఇచ్చెదనని డేగకు చెప్పెను. ఎంత మాంసము కోసినను పావురము బరువుకు సమానము కాలేదు, శిబి చక్రవర్తి పావురాన్ని రక్షించడం కోసం తనే తక్కెడలో కూర్చొనగా తక్కెడ రెండు వైపులా సరి సమానమయ్యెను. అందువలన శిబి చక్రవర్తికి 'అశ్వమేధ యాగము' చేసిన ఫలము లభించెను.

*ప్రశ్నలు :*

అ) దేవతలు ఏ రూపములను ధరించిరి ?

ఆ) పావురము ఎవరిని శరణు వేడెను ?

ఇ) శిబి చక్రవర్తి ఎలాంటివాడు ?

ఈ) పావురమును కాపాడుట కొరకు శిబి చక్రవర్తి ఏమి చేసెను ?

## భాగ - బి

## (వ్యాకరణం, అలంకారం, చందస్సు)

ఈ కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి వాటిలో సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన ఖాళీస్థలములో క్రమాక్షరముతో జవాబు రాయండి : $10 \times 1 = 10$

46. 'నీలాంబరం' - ఇది ఈ సంధి

(ఎ) అకార సంధి (బి) ఇకార సంధి

(సి) సవర్ణదీర్ఘ సంధి (డి) త్రిక సంధి

47. యశము - ఈ పదానికి అర్థం

(ఎ) కీర్తి (బి) ప్రేమ

(సి) అనురక్తి (డి) ఓర్పు

48. చేయి, మిక్కిలి — అను పదములకు నానార్థము నిచ్చు పదం

(ఎ) కరి (బి) గజము

(సి) కరము (డి) ఏనుగు

49. సుఖ సంతోషాలు — ఇది ఈ సమాసము

(ఎ) షష్ఠీతత్పురుషం (బి) ద్వంద్వ సమాసమం

(సి) కర్మధారయ సమాసమం (డి) బహువ్రీహి సమాసం

50. 'తామసి' — ఇది ఈ గణమగును

(ఎ) 'మ' గణం (బి) 'త' గణం

(సి) 'ర' గణం (డి) 'భ' గణం

51. ఆకాశం — ఈ పదమునకు వికృతి పదం

(ఎ) ఆకసం (బి) అకశం

(సి) అవకాశం (డి) అకాశం

52. కి, కు, యొక్క, లో, లోపల — ఈ విభక్తి ప్రత్యయం

(ఎ) చతుర్థీ విభక్తి (బి) పంచమీ విభక్తి

(సి) షష్ఠీ విభక్తి (డి) సప్తమీ విభక్తి

53. ఆకాశం, గగనం, అంబరం, సంబరం — వీటిలో గుంపుకు చెందని పదం

(ఎ) ఆకాశం (బి) గగనం

(సి) అంబరం (డి) సంబరం

54. స, జ, భ, జ, జ, ర — అను గణాలు ఈ పద్యానికి చెందినది

(ఎ) ఉత్పలమాల (బి) చంపకమాల

(సి) శార్ధూలం (డి) మత్తేభం

55. సుమిత్ర యొక్క తనయుడు — వ్యుత్పత్త్యర్థము నిచ్చు

(ఎ) రాముడు (బి) లక్ష్మణుడు

(సి) భీముడు (డి) దుర్యోధనుడు

కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

56. హితం × అహితం ; ధర్మం × ......................... .

57. మహాభారతం-పర్వములు ; రామాయణం ; ......................... .

58. వన్నె - వన్నియ ; కన్య ; ......................... .

59. ఆ, ఈ, ఏ లు - త్రికములు ; ఏ, ఓ, ఆర్ లు ; ......................... .

60. ఈ కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెల్పండి : 1 × 3 = 3

యాదవ సింహ నాతలపునప్పుడు వారల పాటొకింతయౌ

61. ఈ కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3

తుంగభద్రానది గంగానది వలె సమాన గౌరవాన్ని పొందింది

## భాగ - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

62. కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి : 1 × 3 = 3

పెద్దల మాట చద్ది మూట.

*లేదా*

అనువుగానిచోట అధికుల మనరాదు.

63. ఈ కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి : 1 × 5 = 5

నీవు చదివిన మంచి పుస్తకమును గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

*లేదా*

విహార యాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

64. ఈ కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి : 1 × 5 = 5

* క్రీడలు - ప్రాముఖ్యత
* వాతావరణ కాలుష్యం
* గ్రంథాలయాలు